# ఘనంగా ఎంఎల్ఏ సునీత రెడ్డి జన్మదిన వేడుకలు



తరువాయి 4లో

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 06 ఏప్రిల్, 2024 | పేజీలు : 05

# పోలీసుల అదుపులో వసూల్ రాజాలు

## బాధితుల ఫిర్యాదుతో వెలుగులోకి వస్తున్న విస్తుపోయే నిజాలు

**ప్రజాపక్షం/రాయపర్తి :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ గా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా ఉండాల్సిన జర్నలిజం, పత్రికా స్వేచ్ఛలు కొంతమంది కేటుగాళ్ల వ్యవహార శైలి కారణంగా రోజు రోజుకు అబాసుపాలవుతున్నది. ఎటువంటి అర్హతలు లేకున్నా కొంతమంది వ్యక్తులు జర్నలిస్టుల ముసుగులో సాగిస్తున్న వసూళ్ల వ్యవహారం తాజాగా రాయపర్తి మండలంలో పోలీస్ స్టేషన్ కు చేరడం కలకలం రేపుతున్నది. రాయపర్తి మండలంలోని 39 గ్రామాలలో విధులు నిర్వర్తిస్తున్న అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులను సమయపాలన పేరుతో కొందరు వసూల్ రాజాలు తాము అనుదిన ం విలేకరులమంటూ చేస్తున్న వేధింపులకు తాళలేక బాధితులు పోలీసులను ఆశ్రయించిన సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే మండలంలోని కొలనుపల్లి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఈనెల 01న పాఠశాల విధులకు 15 నిమిషాలు ఆలస్యంగా హాజరైనట్లు సమాచారం. ఇదే అదునుగా భావించిన మండలానికి చెందిన ఓ ఇద్దరు వ్యక్తులు పాఠశాలకు చేరుకొని సదరు ఉపాధ్యాయ బృందంతో తాము విలేకరులమని చెబుతూ విధులకు సమయపాలన పాటించకుండా ఎలా హాజరవుతారు అంటూ వాగ్వివాదానికి దిగినట్లు తెలిసింది. అంతేగాక ఉపాధ్యాయ బృందంపై నానా దుర్భాషలాడుతూ మహిళా ఉపాధ్యాయురాలి విధులకు ఆటంకం కల్పించడంతో సదరు ఉపాధ్యాయులు డయల్ హండ్రెడ్ కు ఫోన్ చేసి సమాచారం అందజేయడంతో పాటు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్కు చేరుకొని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. బాధిత ఉపాధ్యాయుల ఫిర్యాదుతో మండలంలో ఉద్యోగులను అనుదిన ం వేధింపులకు గురిచేస్తున్న స్వయం ప్రకటిత విలేకరుల వ్యవహార శైలి పై స్థానిక ఎస్సై వద్దే సందీప్ కుమార్ సమగ్ర విచారణ జరుగుతుండడంతో విస్తు పోయే విధంగా వసూళ్ల పర్వం కు సంబంధించిన సంఘటనలు, ఆధారాలు వెలుగులోకి వస్తున్నట్లు తెలుస్తున్నది. దీంతో సదరు వసూల్ రాజాలను పోలీస్ స్టేషన్కు పిలిపించుకొని విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. ఈ విషయమై స్థానిక ఎస్సై వద్దే సందీప్ కుమార్ ను వివరణ కోరగా బాధితుల ఫిర్యాదుతో వసూల్ రాజాల వ్యవహార శైలిపై సమగ్రంగా విచారణ జరుపుతున్నామని. అధికారుల ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని వివరించారు.



వివరాలు మెయిన్‌లో

## కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

# బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ఆదర్శనీయం



## జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మాజీ ఉపప్రధాని సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ బడుగు బలహీ నవర్గాల కోసం బాబు జగ్జీవన్‌రామ్ కృషి చేశారన్నారు. జగ్జీవన్‌రామ్ అందరికీ అదర్శప్రాయుడని కొనియా డారు. వివక్ష లేని సమాజం కోసం జగ్జీవన్ రామ్ కృషి చేశారని, దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారన్నారు. కుల రహిత సమాజం కోసం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్‌రామ్ కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, ఆర్ఎస్ఐలు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఏఆర్ స్పెషల్ పార్టీ, సిబ్బంది పాల్గొన్నారు.

# కేసును త్వరతగతిన చేధించిన సంగారెడ్డి రూరల్ పోలీసులు



4 లో

# గజ్వేల్ లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



## హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు

**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ పట్టణంలోని మదీనా మజీద్ వద్ద శుక్రవారం సాయంత్రం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, వైస్ చైర్మన్ జకియొద్దీన్, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాధాసు శ్రీనివాస్, మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ యూసుఫుద్దీన్, మదర్సా చైర్మన్ హైదర్ పటేల్, నాచగిరీ ట్రస్టు బోర్డు సభ్యులు కొట్టాల యాదగిరి, పట్టణ పార్టీ అద్యక్షులు నవాజ్ మీరా, వర్గల్ జెడ్పీటిసీ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రబలగాల కవాత్



**ప్రజాపక్షం/వేలేరు :** త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వేలేరు మండలంలోని పీచర,వేలేరు గ్రామాలలో కేంద్రబలగాలు ధర్మసాగర్ సిఐ మహెందర్,ఎస్సై హరిత ఆద్వర్యంలో కావాత్ నిర్వహించారు ఈసంధర్భంగా సిఐ,ఎస్సై లు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎవ్వరైనా ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడినట్లైతే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు కార్యక్రమంలో ధర్మసాగర్ సిఐ మహెందర్,వేలేరు ఎస్సై హరిత పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామంలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి శిఖరకళష ప్రతీష్టా మహోత్సవం,పెద్దమతల్లి బోనాలు ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో మూడురోజులు జరిగే మహోత్సవవేడులు గురవారం నుండి ప్రారంభంకాగా ఈరోజున అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో డిజె పాటలతో, డప్పుచప్పుల్లతో పెద్దమ్మతల్లికి మొక్కులు సమర్పించుకోవడం జరిగింది కార్యక్రమంలో ముదిరాజ్‌కులం అధ్యక్షుడు ఆల్ల రమేష్, ఉపఅధ్యక్షుడు ఎలుబాక కనుక రాజు, కార్యదర్శి పిట్టల యాదగిరి, కోశాధికారి పోలు తిరుపతి, డైరెక్టర్లు పోలు నాగరాజు, పోలు తిరుపతి, వెంగల సంపత్ పాల్గొన్నారు.

## రేవూరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/సంగెం :** మండలంలోని కాపులకనపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సంగెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి అధ్యక్షతన నీటి సంఘం మాజీ ఛైర్మన్ పొలాల ప్రభాకర్, మాజీ వార్డుసభ్యులు నల్ల తీగల ప్రభాకర్, పల్లె రాజు, గట్టికొప్పుల వెంకటేశ్వర్, తోటకూరి శ్రీనివాస్‌గౌడ్, తోటకూరి బిక్షపతిగౌడ్, మహారాజు రాజు, మహారాజు నరేశ్, పల్లె రాజు, సదిరం రాజ్‌కుమార్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల కార్యదర్శి గ్రామ పార్టీ అధ్యక్షుడు సదిరం చంద్రమౌళి, ఉపసర్పంచ్ పాల్గొన్నారు.

## బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం కృషి

**ప్రజాపక్షం/రాయపర్తి :** వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి మండల ఎన్నికల కన్వీనర్ నూనే అనిల్ అన్నారు. శుక్రవారం మండలంలోని దుబ్బాతండా గ్రామంలో బూత్ అధ్యక్షులు సోడియా సురేష్ ఆధ్వర్యంలో బూత్ కమీటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సమస్తగతంగా బూత్ పటిష్టంగా ఉంటేనే పార్టీ అభివృద్ధి చెందుతుందనీ అన్నారు. బూత్ స్థాయి కార్యకర్తలు పార్టీ కి పునాది అని ప్రజలను మోదీ కుటుంబం లోకి ఆహ్వానించాలని అన్నారు.

# వలసలు, సవాళ్లు బిఆర్ఎస్‌కి కొత్త కావు

**ప్రజాపక్షం/జహీరాబాద్ :** 2001 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న తీవ్ర అన్యాయాన్ని ఎదిరించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కాంక్షతో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అతికొద్ది మందితో కలిసి టిఆర్ఎస్ పార్టీని స్థాపించి చరిత్రలో నూతన అధ్యయనం సృష్టిస్తూ 2004, 2009 ఎన్నికల్లో కేవలం రెండు పార్లమెంట్ సభ్యులతో పార్లమెంట్ లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం బలమైన వాణిని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ పార్లమెంటులో వినిపించి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చే పరిస్థితికి తీసుకొచ్చి అన్ని వర్గాల మద్దతుతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాదించుకొన్నారని బిఆర్ఎస్ నియోజకవర్గ నియోజకవర్గ సీనియర్ నాయకులు సయ్యద్ అత్తర్ తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సయ్యద్ అత్తర్ మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ 39 సీట్లు సాధించి అధికారానికి దూరం అవ్వగానే గతంలో అధికార దాహంతో వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో వలస వచ్చిన నాయకులే తమ స్వార్థం కోసం పార్టీని విడుతున్నారని, అలాంటి వలసవాదులతో బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో



జహీరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మణిక్ రావు విజయం కోసం సమిష్టి కృషి చేసిన విదంగానే 2024 మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ విజయం సాధించడం ఖాయం అని, గత రెండు టర్ములు బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎంపీ బిబి పాటిల్ తన స్వార్థం కోసం పార్టీని విడరని, మాజీ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య మంత్రి హరీష్ రావు మార్గనిర్దేశకత్వంలో పని చేసి జహీరాబాద్ ఎంపీగా గాలి అనిల్ కుమార్ విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతమని, తమ స్వార్థం కోసం పార్టీలు మారే నాయకుల వల్ల బీఆర్ఎస్ పార్టీకి ఎటువంటి నష్టం లేదని, ఇటువంటి వలసవాదులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ బశిరోద్దీన్, సయ్యద్ అత్తర్ పాల్గొన్నారు.

# అధిష్టానం నిర్ణయం శిరసావహిస్తాం



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్ :** పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పెద్దలు కలిసి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని పార్టీలోకి తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చేపూరి చిరంజీవి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలోచిరంజీవి మాట్లాడుతూ తాను వ్యక్తిగతంగా 2014 2018 2023 లో జరిగినటువంటి ఎమ్మెల్యే ఎన్నికల్లో టికెట్ కొరకు అభ్యర్థిత్వం పెట్టుకోవడం జరిగిందని అవకాశం వచ్చినా రాకున్నా అధిష్టానం పిలుపుమేరకు పార్టీ బలోపేతానికి కృషి చేశానన్నారు. అలాగే ఎమ్మెల్యే కడియం శ్రీహరిని పార్టీలోకి తీసుకోవడం మనసు పూర్తిగా ఆహ్వానిస్తున్నామన్నారు. అదేవిధంగా పార్టీ నిర్ణయించిన ఎంపీ అభ్యర్థిని కడియం కావ్యకి పూర్తి మద్దతు తెలియజేస్తూ ఆమెను భారీ మెజార్టీతో గెలిపించు కోడానికి కృషి చేస్తామన్నారు. కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందరం కలిసి ఎంపీ అభ్యర్థులను గెలిపించుకుని రాహుల్ గాంధీని ప్రధాని చేయాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ జెండా మోస్తున్న కార్యకర్తలు అందరికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నలిమేల ఏలియా, యూత్ మండల అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత్ పాల్గొన్నారు.

## చలో తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/వేలేరు :** నేడు హైదరాబాద్‌లోని తుక్కుగూడలో జరిగే బహిరంగ సభను విజవంతం చేయాలని వేలేరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి సపంపత్ పిలుపునిచ్చారు శుక్రవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ సమీపంలోని సత్తిగారి రవి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరుగ్యారంటీలను అమలు చేసిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలచేతిలోని ఓటమిని జీర్ణించుకోలేకనే అవాక్కులు చెవాక్కులుగా పేలుతున్నారని త్వరలో ఇలాంటి ప్రేలాపనలు మానుకోవాలని లేకుంటే త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధిచెప్పి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు కత్తి సంపత్, మాజి జడ్‌పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండలఇంచార్జ్ మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, గ్రామ మాజీఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, సంపత్, మల్లయ్య పాల్గొన్నారు.

# భానుడు భగ భగ.! దంచి కొడుతున్న ఎండలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భానుడు నిప్పుల కొలిమిలా మారడంతో ఎండలు దంచికొడుతున్నాయి. సూర్య ప్రతాపంతో రోజురోజుకు రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో శుక్రవారం అత్యధికంగా 44 డిగ్రీలకు చేరుకుంది. అగ్నిగుండంలా తలపిస్తున్న ఎండల వేడిని తట్టుకోలేక జనాలు బెంబేలెత్తుతున్నారు. ఉష్ణోగ్రత తీవ్రత రోజురోజుకు క్రమంగా పెరుగుతుండటంతో జనాలు ఉక్కపోత భరించలేక కూలర్లు, ఏసీలు, ఫ్యాన్ లకు పరిమితమవుతున్నారు. దీనితో విద్యుత్ వినియోగం పెరిగి కరెంట్ బిల్లులు తడిసి మోపడవుతున్నాయి. సూర్య ప్రతాపంతో దంచికొడుతున్న ఎండల తీవ్రతకు రోడ్లు, వీధులన్ని జనసంచారం లేక నిర్మానుష్యంగా మారాయి. రాష్ట్రంలోని ఉత్తర తెలంగాణాతో పాటు పలు జిల్లాలో అత్యధికంగా 43డిగ్రీలకు చేరడంతో ఎల్లో అలెర్ట్ జారీ చేసి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. మే నెల రెండవ వారంలో ఉండాల్సిన ఎండల తీవ్రత ఎప్రిల్ నెలలోనే కొనసాగుతుండటంతో ఆందోళన చెందుతున్నారు. ఎండల తీవ్రత నుండి ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా.సుస్మిత పేర్కొన్నారు. అత్యవసరం అయితే తప్ప ఇళ్ళ నుండి బయటకు వెళ్ళకుండా ఉండాలని, తప్పనిసరిగా వెళ్ళాల్సి వస్తే ఎండల తీవ్రత దృష్ట్యా టోపీ, రుమాలు, టవల్ లాంటివి తలపైన వేసుకోవాలని, అదే విధంగా తమ వెంట నీళ్ళ బాటిల్ తీసుకెళ్ళాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా జ్వరాలు, వాంతులు, విరోచనాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నీటిని అధికంగా తీసుకోవాలని ఆమె తెలిపారు. ఎండల తీవ్రత కారణంగా శరీరంలో నీటి శాతం తగ్గిపోయి వడదెబ్బ సోకకుండా చల్లని ప్రదేశంలో విశ్రాంతి తీసుకునేలా జాగ్రత్తలు పాటించాలని వేసవిలో శీతల పానీయాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వకుండా నీటి శాతం అధికంగా ఉండే కర్బూజ, దోస, కొబ్బరి బొండాలు, మజ్జిగ, నిమ్మరసం, పండ్లరసాలు తరుచుగా తీసుకొని అధిక ఉష్ణోగ్రతల నుండి రక్షణ పొందాలని డా॥ సుస్మిత పేర్కొన్నారు.

## 108, 102 అంబులెన్స్‌లు ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం, కమలాపూర్ :** కమలాపూర్ హస్పటల్ ప్రాంగణంలో ఉన్నటువంటి 108, 102 అంబులెన్స్ లను ఉమ్మడి వరంగల్ జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ పాటి శివ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. అంబులెన్స్‌లోని పరికరాలు, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవికాలం దృష్ట్యా ప్రజలు వడదెబ్బకి గురయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పైలెట్ కేదారి, ఈఎంటి ఉపేందర్, 102 కెప్టెన్ తిరుపతి పాల్గొన్నారు.

## గ్రీన్‌వుడ్ స్కూల్‌లో ఘనంగా జిఫెయిర్



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** హనుమకొండ జిల్లాలోని హసన్‌పర్తి ఎర్రగట్టుగుట్ట సమీపంలో గల గ్రీన్‌వుడ్ పాఠశాలలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థులను సామర్థ్యాన్ని వెలికితీసేందుకు జిఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ జి. భరద్వాజ నాయుడు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడారు. విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసి వారిలోని ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలో గ్రీన్‌వుడ్ పాఠశాల ముందుంటుదన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిఎం ప్రభుకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజులాదేవి, ఉప ప్రధానోపాధ్యాయులు ఎల్. మహేందర్, ఎసిఒ శ్రీకాంత్, హర్షవర్ధన్, రుమానా, ఎఒ మురళి, హెచ్ఆర్, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్‌పార్టీ మహిళా కార్యదర్శిగా పోరెడ్డి లక్ష్మి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రచార కార్యదర్శిగా రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన పోరెడ్డి లక్ష్మిని నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిర చేతుల మీదుగా లక్ష్మి నియామక పత్రాన్ని అందుకున్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సునీతరావు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీశ్ చందర్‌రెడ్డి, మహిళ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, జిల్లా, మండల పార్టీ నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపు కొరకు కృషి చేస్తానన్నారు.

## రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంగా శుక్రవారం రోజున నూతన బస్టాండ్ ఆవరణలో రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంజీవ్ చంద్రయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాలమహానాడు కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ యాత్ర ఈ నెల 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు అలంపూర్ నుండి అదిలాబాద్ నుండి హైదరాబాద్ వరకు యాత్ర కొనసాగుతుందని ఇందులో బాగుంగానే రేపు శనివారం రోజున మధ్యాహ్నం 2 గంటలకు మెదక్ జిల్లా రామయంపేట చేరుకుంటుందని, ఈ యాత్రకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాలందరూ నాయకులు విద్యార్థులు మేధావులు కార్మికులు కర్షకులు ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్మాట బాబు తంబలి రమేష్, గరుగుల శ్రీనివాస్, బ్యాగరి రాజు, ఎరుకల రమేష్, కొమ్మట స్వామి, గరుగుల అశోక్, ప్రశాంత్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధిద్దాం

## సమాజ సేవకర్తగా ఎనలేని గుర్తింపు పొందిన మహనీయుడు జగ్జీవన్ రామ్

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడని, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధిద్దామని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండన్ సురేందర్ గౌడ్, న్యాయవాది జీవన్ రావ్ లు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 27 ఏండ్లకే ఎమ్మెల్యే గా గెలుపొందిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని గుర్తు చేశారు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడని పేర్కొన్నారు. 1946లో జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడని గుర్తుచేశారు. అదే విధంగా భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు.అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించారన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశారన్నారు. మరీ ముఖ్యంగా అతను 1971 ఇండోపాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నాడు. ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మధుసూదన్ రావ్, మాజీ కౌన్సిలర్ లు తిమ్మన్నగారి అనిల్ కుమార్, గోదల జ్యోతికృష్ణ, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, మందుగుల గంగాధర్, బొజ్జ పవన్, బోయిని కిష్టయ్య, జిలకరి రాజలింగం, గూడూరి క్రిష్ణ, దాయర రవి, రమేశ్, ఇస్మాయిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్, గాడి రమేశ్, దయాసాగర్, పద్మ మనోజ్ కుమార్, హరిత, ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు బాల్ రాజ్, పోచేందర్, ప్రవీణ్, దేవులా తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన శ్రీనివాస్



ప్రజాపక్షం/గజ్వేల్ : గజ్వేల్ మండల పరిధిలోని కోమటి బండకు చెందిన షేక్ రవీందర్ (30) మృతి చెందగా, శుక్రవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శించారు. కాగా వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక సహాయం అందజేసి సానుభూతిని వ్యక్తం చేశారు. మృతునికి ముగ్గురు పిల్లలు, భార్య ఉన్నారు. అదే విదంగా అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఉబ్బని ఆంజనేయులు అనారోగ్యంతో బాధపడుతుండగా, పరామర్శించారు. మరో కుటుంబానికి చెందిన షేక్ ప్రశాంత్ రోడ్డు ప్రమాదంలో కోమాలోకి వెళ్లగా ఆరోగ్యం కుదుటపడి ఇంటికి పరిమితమైన ప్రశాంత్‌ను కూడా పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట భారస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ తుం శేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ భాస్కర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నర్సింలు, నాయకులు బురాన్, నిజామోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లిలో అగ్నిగుండాల ఏర్పాట్లు

ప్రజాపక్షం/కొమురవెల్లి : కొమురవెల్లిలో అగ్నిగుండాల సందర్భంగా తోట బావి వద్ద ఏర్పాట్లను ఆలయ ఈవో బాలాజీ, ఎస్ఐ నాగరాజు, డీఈడి రాజేశ్వర్, ఎఈ సతీష్ పరిశీలిస్తున్నారు.దేవాలయంకు వచ్చే భక్తులకు క్యూలైన్లో త్రాగునీరు పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో తెలిపారు.

## రఘునందన్ రావు గెలుపుకు బిజెపి కార్యకర్తల ప్రచారం

ప్రజాపక్షం/రామాయంపేట : మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాదవనేని రఘునందన్‌రావు గెలుపు కోసం ఆపార్టీ కార్యకర్తలు శుక్రవారం ప్రచారం చేపట్టారు. పార్టీ కార్యాలయం నుండి ప్రచారం ప్రారంభించి ఇంటింటా తిరుగుతూ నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరుచాలని అన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బానుచందర్, శంకర్‌గౌడ్, నవాత్‌రాజు, దామోదర్, కార్తీక్, నరేందర్‌లో పాటు ఉన్నారు

## రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలి



ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్ : శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గీత కార్మికులు,గౌడ కులస్తులు సుఖ సంతోషాలతో ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో గౌడ కులస్తులు, గీత కార్మికుల ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ 5016 రూపాయల విరాళం అందించారు. ఆ మొత్తం నగదును రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల, గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అని పూర్వం నుండి గౌడ కులస్తులు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నీ ఇలవేల్పుగా కొలుచుకుంటూ ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తామని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దయవల్ల ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాలని, గౌడ కులస్తులు, గీత కార్మికులతో పాటు గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని బుర్ర రమేష్ గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల జేఏసీ ముఖ్య సలహాదారు బుర్ర కుమారస్వామి గౌడ్, గౌడ సంఘాల జేఏసీ నాయకులు మాచర్ల నరసయ్య గౌడ్, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు పాలకుర్తి వెంకట స్వామి గౌడ్, ఉపాధ్యక్షులు బొడిగె అశోక్ గౌడ్, కమిటీ సభ్యులు బుర్ర శంకర్ గౌడ్, పాలకుర్తి ప్రవీణ్ కుమార్ గౌడ్ మాచర్ల సంతోష్ గౌడ్, తాళ్లపల్లి మహేందర్ గౌడ్,తాళ్లపల్లి దేవేందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో ఘనంగా 116వ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ ఆయశాలకు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, జనగామ ఎంఎల్‌వి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. శుక్రవారం బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు జనగామ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్‌బి అతిథిగృహం వద్ద ఉన్న బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికియ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ సోషల్ వెల్ఫేర్ అధికారి దయానందరాణి, బిసి వెల్ఫేర్ అధికారి రవీందర్, వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, మున్సిపల్ కమీషనర్, ఎంఎల్‌వి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మేడ శ్రీనివాస్, దళిత రత్న డాక్టర్ సిహెచ్ రాజమౌళి, పగిడిపాటి సుగుణాకర్‌రాజ్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య, మున్సిపల్ చైర్మన్ పోకల జమున తదితరులు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జాతి అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్‌రామ్ ఎంతో చేశాడన్నారు. భారత ఉప ముఖ్యమంత్రిగా ఆయన కార్మిక హక్కులు,



శ్రేయస్సు కోసం కొట్లాడాడన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ మల్లిగారి మధు, వార్డెన్ రాంనర్సయ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గిరిమల్ల రాజు, మల్లిగారి రాజు, కౌన్సిలర్ గాదెపాక రాంచందర్, బొట్ల శ్రీనివాస్, నీర్మాల రాములు, బిఆర్ఎస్ నాయకులు తిప్పారపు విజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎస్ నర్సింగరావు, బొట్ల నర్సింగరావు, గంగం నర్సింహ్మారెడ్డి, మిద్దెపాక స్టాలిన్, కమలాకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పిఏసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, ప్రసాద్, ఎంఆర్‌పిఎస్ నాయకులు రాగళ్ల ఉపేందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, విజయ తదితరులు పాల్గొన్నారు.

## జనజాతర సభను జయప్రదం చేయండి : కొమ్మూరి



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం తక్కుగూడలో జరిగే జన జాతర సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జనజాతర సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుక్కుగూడలో జరిగే సభకు విద్యార్థులు, యువకులు, మహిళలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరుగుతున్న మొదటి సభ కావడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సభకు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంకగాంధీలు హాజరవుతున్నారన్నారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జనాన్ని తరలించడం కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంఛార్జీ భవానిరెడ్డి, చామల అనిల్, మండల నాయకులు పాల్గొన్నారు.

## బిజెవైఎం మండల అధ్యక్షుడిగా గుండు రాజేష్

ప్రజాపక్షం/మంగపేట : ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన గుండు రాజేష్ మంగపేట మండల భారతీయ జనత పార్టీ యువ మోర్చా అధ్యక్షులుగా ములుగు జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు నాగరాజు శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. గుండు రాజేష్ మాట్లాడుతూ నామీద ఉన్నా నమ్మకంతో నాకు యువ మోర్చా అధ్యక్షులుగా నియమించిన యువ మోర్చా అధ్యక్షులు నాగరాజు జిల్లా పార్టీ అధ్యక్షులు సిరికొండ బలరాం, అజ్మీరా, కృష్ణవేణి, లింగంపెల్లి శ్రీనివాస్, మంగపేట పార్టీ అధ్యక్షులు పల్నాటి సతీష్, ముఖ్యంగా మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాజీ ఎంపి సీతారాం నాయక్ కు అందరికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలల్లో మండలంలో బిజెపి పార్టీకి మెజారిటీ ఓట్లు వచ్చేటట్లు ముచ్చటగా మూడోసారి మోడీ ని ప్రధాన మంత్రి చేయటంలో కీలక పాత్ర పోషిస్తానని అని అన్నారు.

## పలుశుభకార్యాక్రమాలకుహాజరైన దుద్దిల్ల శ్రీనుబాబు



ప్రజాపక్షం/మహ ముత్తారం : పెగడ పల్లి గ్రామములో గుగులోత్ సాయి ప్రియ క్రాంతి గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను శుక్రవారం ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ దుద్దిల్ల శ్రీను బాబు, గోగులోత్ హేమ శ్రీ, హేమ్ సింగ్ గార్ల వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను దుదిల్ల శ్రీను బాబు వారిని ఆశీర్వదించారు. పెగడపల్లి గ్రామములో అజ్మీరా సరస్వతి మోహన్ మరియు నునవత్ శరణ్య పారం సింగ్ ఇటీవల వివాహం కాగ వారి ఇంటికి వెళ్ళి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లింగమల శారద, దుర్గయ్య, ఎంపీపీ రత్నం సుభద్ర, సదవాలి, నాయకులు జాటోత్ వంశీరాజ్, కో ఆప్షన్ నెంబర్ నజీర్ ఖాన్, మాజీ వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ ముక్కెర రాజమల్లు, కాంగ్రెస్ పార్టీ ప్రచార.కార్యదర్శి సకినాల రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుల నియామకం



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : జనగామ జిల్లాలోని 11 మండలాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల నియామకం జరిగింది. మండలాధ్యక్షుల్ని నియమిస్తూ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. జనగామ నియోజకవర్గంలోని బచ్చన్నపేట మండల పార్టీ అధ్యక్షులుగా నూకల బాల్‌రెడ్డి, చేర్యాల మండల అధ్యక్షులుగా కొమ్ము రవి, చేర్యాల పట్టణ అధ్యక్షులుగా మంచాల చిరంజీవి, దూల్మిట్ట మండల అధ్యక్షులుగా కోల సాయిలుగౌడ్, జనగామ పట్టణ అధ్యక్షులుగా చెంచారపు బుచ్చిరెడ్డి, జనగామ మండల అధ్యక్షులుగా లింగాల నర్సిరెడ్డి, కొమురవెల్లి మండల అధ్యక్షులుగా మహాదేవని శ్రీనివాస్, మద్దూర్ అధ్యక్షులుగా మ్యాక మల్లేషం, నర్మెట అధ్యక్షులుగా రాజబోయిన లక్ష్మినారాయణ, తరిగొప్పుల మండల అధ్యక్షులుగా వగలబోయిన యాదగిరిగౌడ్, పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులుగా నల్లా శ్రీరాములును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం వీరంతా జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షులుగా నియమించినందున తమపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామన్నారు.

## ఘనంగా సంగారెడ్డిలో బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు

### ఎంఎల్ఎ చింతా ప్రభాకర్

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే చింతాప్రబాకర్ పూలమల వేసి నివాళులరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ప్రదాన కార్మిక శాఖ మంత్రిగా దేశ అభివృద్ధి ప్రదాతగా బాబుజగ్జీవన్‌రామ్ జీవితం ఆదర్శమన్నారు. మొదటి సారి అంటరానితనం, అణచివేతలకు గురైన దళితుల పక్షాన నిలబడి కుల వివక్షపై ఆగ్రహించిన తొలి నాయకులు బాబూ జగ్జీవన్‌రామ్ అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి, కసాల బుచ్చిరెడ్డి ,నరహరిరెడ్డి, పట్టణ అద్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి పి. నర్సింలు కసిని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసోమేశ్వర ఆలయంలో ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూజలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరక్టర్ జనర్ శశాంక్ గోయల్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వల్మిడి శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్మార్ పింకేష్‌కుమార్, ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరం దేవస్థానం ఇఒగా మారుతి

**ప్రజాపక్షం/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం దేవస్థానం ఇంచార్జి ఈఓగా ఎడ్ల మారుతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కాళేశ్వరం దేవస్థానంలో పూర్తి స్థాయి ఈఓగా విధులు నిర్వహించిన శెనిగల మహేష్ గత మహాశివరాత్రి ఉత్సవాల కంటే ముందు దీర్ఘ కాలిక సెలవుపై వెళ్ళడంతో సిరిసిల్ల జిల్లా అగ్రహారం దేవస్థానంలో ఈఓగా పనిచేస్తున్న ఎడ్ల మారుతికి కాళేశ్వరం దేవస్థానంలో తాత్కాలికంగా ఆలయ ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. దీర్ఘ కాలిక సెలవుపై వెళ్ళిన ఈఓ మహేష్ ను గత కొద్ది రోజుల క్రితం రేగొండ మండలం కొడవటంచ దేవస్థానానికి డిప్యుటేషన్ పై బదిలీ చేయడంతో ఆలయం నుండి రిలివ్ కాక ఇప్పటి వరకు కాళేశ్వరం ఈఓగానే కొనసాగారు. దేవాదాయ, ధర్మాదాయ కమీషనర్ ఉత్తర్వుల మేరకు డిప్యుటేషన్ బదిలీపై వెళ్లిన మహేష్ స్థానంలో గతంలో ఇక్కడ ఇంచార్జి ఈఓ బాధ్యతలు నిర్వహించిన ఎడ్ల మారుతిని తిరిగి కాళేశ్వరం ఆలయ ఇంచార్జి ఈఓగా నియమించారు. గత రెండేళ్ల క్రితం కాళేశ్వరం దేవస్థానం ఇంచార్జి ఈఓగా పనిచేసిన అనుభవం కూడా ఉండటంతో కాళేశ్వరం దేవస్థానం ఈఓ బాధ్యతలను ఎడ్ల మారుతికి అప్పగించినట్లు తెలుస్తోంది.

## ఘనంగా ఎంఎల్ఎ సునీత రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ పట్టణంలోని కంజర్ల శంకర్ యాదవ్ కళ్యాణ మండపంలో శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ నాయకులు సునీత రెడ్డి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు సునీత రెడ్డి అభిమానులు భారీ కేకు తయారుచేసే ఎమ్మెల్యే సునీత రెడ్డి చేతుల మీదుగా కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు ఎప్పటికీ అందుబాటులో ఉండి సేవలందిస్తానని అన్నారు. ప్రాణం ఉన్నంత వరకు టిఆర్ఎస్ పార్టీలోని కొనసాగుతానని ఆమె అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని టిఆర్ఎస్ నాయకులు సునీత రెడ్డి అభిమానులు భారీగా తరలివచ్చి సునీతా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సమస్య చైర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నహిముద్దీన్, నాయకులు సత్యం గౌడ్, జ్ఞానేశ్వర్, షేక్ హుస్సేన్, బిక్షపతి, నాగేష్, శేఖర్ పాల్గొన్నారు.

# కేసును త్వరతగతిన ఛేదించిన సంగారెడ్డి రూరల్ పోలీసులు

### సిసిఎస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్‌పి చెన్నూరి రూపేష్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** దారి దోపిడీలకు పాల్పడుతూ ఒక వ్యక్తి మరణానికి కారణమైన ఇద్దరు నిందితులను అదుపులోకి సంగారెడ్డి పోలీసులు కేసును త్వరతగతిన ఛేధించారు. ఈ సందర్భంగా సీనియర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఎస్పీ మాట్లాడుతూ తేది 02.04.24 నాడు ఉదయం 11.00 గంటల ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మృతుడు మోహినోద్దీన్ తండ్రి ఇద్రేస్ ఖాన్ వయస్సు 31 సంవత్సరాలు, 2 మహమ్మద్ ఇసాక్ 3. మహమ్మద్ కైఫ్, అర్జున్ గౌతంలు ఫయాజ్ ఖాన్, సైఫ్ ఖాన్‌లలతో కలసి రుద్రారం గ్రామము నుండి బోలెరో వాహనములో సిమెంట్ పలకలు వేసుకొని చిమ్నాపూర్ గ్రామంలో ఖాళీ చేసి అక్కడి నుండి మల్లేపల్లి గ్రామానికి వెళ్లి అక్కడ సాయంత్రం వరకు పనిచేసుకొని తిరిగి రుద్రారం గ్రామానికి వెళుతూ సాయంత్రము 7.00 గంటల సమయంలోమార్గ మద్యలో కంది గ్రామ శివరులో గల జమ్ ,జమ్ డాబా దగ్గర ఎన్ హెచ్ 65 ప్రక్కన సైఫ్ ఖాన్ మామ అయినటువంటి కపిల్ ఖాన్ సిమెంటు పలకల షాప్ దగ్గర భోజనము గురించి ఆగి భోజనం చేసిన తరువాత అక్కడి నుండి రాత్రి సుమారు 9 గంటల సమయంలో సైఫ్ ఖాన్ ,అర్జున్ గౌతమ్ బైక్‌పై వస్తాము అనగా మిగత ముగ్గురు అయిన 1 మృతుడు మొహినోద్దీన్ ,ఇసాక్,కైఫ్ లు జమ్ జమ్ దాబా సమీపంలో సంగారెడ్డి వైపు నుండి పటాన్‌చెర్వు వైపు వెళ్లుతున్న ఒక ఆటోను ఆపుకొని అందులో రుద్రారరము వెళ్తుండగా మార్గ మద్యలో ఐఐటి కంది దాటిన తరువాత ఆటో డైవర్ ,అతనితో పాటు ఆటోలో వెనుక కూర్చున్న మరో వ్యక్తి ఇసాక్ మెడకు కత్తి పెట్టి బయపెట్టి మీ దగ్గర ఉన్న డబ్బులు ఇవ్వమని బెదరించి వారి వద్ద నుండి డబ్బులు ,సెల్ఫోన్లు గుంజుకొని మోహినోద్దీన్ ఆటో డైవర్ ,కైఫ్‌ను వెనుకాల కూర్చున వ్యక్తి నడుస్తున్న ఆటోలో నుండి ముందుగా వేసుకున్న పథకం ప్రకారము వారిని చంపాలని రోడ్ పైకి నెట్టివేసినారు. ఇసాక్ ఆటోలో నుండి తప్పించుకొని దూకేసినాడు ఆటో డైవర్ ,మరొక వ్యక్తి అక్కడి నుండి ఆటోలో పటాన్చెరు వైపు పారిపోయినారు. మోహినోద్దీన్ కైఫ్‌లకు బలమైన రక్తగాయాలు కాగా ఇసాక్ సైఫ్ అర్జున్ గౌతంలను కలసి ఒక ఆటోలో మహినుద్దీన్‌న,కైఫ్ లను ఆసుపత్రికి తరలించగా డాక్టర్ చూసి మొహినోద్దీన్ అప్పటికే చనిపోయాడాని చెప్పినాడు. కైఫ్ కు బలమైన రక్త గాయాలు కావడంతో ఆసుపత్రిలో ఆడ్మిట్ చేసినారని అనంతరం పోలీసు స్టేషన్ నందు తగు చర్య నిమిత్తం




పిర్యాదు చేయగా క్రైమ్ నెంబర్ 165/ 2024 సెక్షన్ 302,394 ఐపిసిలో కేసు నమోదు చేసి 3 టీంలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఈ దర్యాప్తులో బాగాంగా ఈ రోజు తేది 542024 నాడు 12.20 సమయంలో మామిడి పల్లి చౌరస్తాలో ఎన్ .హెచ్ 65 పైన సంగారెడ్డి రూరల్ సిఐ అశోక్ తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి ఒక ఆటో డ్రైవర్ తన ఆటో మలుపుకొని పారిపోతుండగా అట్టి వ్యక్తులపై అనుమానము వచ్చి ఆటోను రోడ్ పక్కన నిలిపి ఆటో డైవర్ అతనితో పాటు ఉన్న వ్యక్తిని ,ఆటో తనిఖీ చేయగా అట్టి ఇద్దరు వ్యక్తుల దగ్గర రెండు కత్తులు ,ఆటో డిక్కిలో రెండు సెల్ ఫోన్‌లు లభించినవి. ఇస్మాయిల్ జేబులో ఒక ఓప్పో పోన్ లబించింది. వాటి గురించి వారిని గట్టిగా విచారించగా వారు తేది 02.04.2024 నాడు రాత్రి సమయంలో ఐఐటి దగ్గర రుద్రారం ఇస్నాపూర్ మద్యలోచేసిన రెండు నేరాలను ఓప్పుకొనినారు.

## ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్

### ఉద్యోగ , పెన్షనర్ల హామీల అమలులో విఫలం

### తుంగలో తొక్కిన వంద రోజుల గ్యారెంటీ హామీలు

### మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలులో రేవంత్ సర్కార్ ఘోరంగా విఫలం చెందినట్లు రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు విమర్శించారు. శుక్రవారం సాయంత్రం గజ్వేల్ పట్టణంలోని కౌన్సిలర్ ఉప్పల మట్టయ్య గుప్త గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం కోసం రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలు కొత్త కొత్త కుట్రలకు తెరలేపుతున్నట్లు తెలిపారు. ఉద్యోగులు, పెన్షనర్లు, నిరుద్యోగులు, మహిళలు, యువత, పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, ఎన్నికల కోడ్ పేరిట కొర్రీలు పెడుతున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, బిజెపిలు చీకటి ఒప్పందంతో బీఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా అక్రమ కేసులు బనాయిస్తూ ముందుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉద్యోగులకు ఇప్పటివరకు 4 డీఏలు చెల్లించాల్సి ఉండగా, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు ఎద్దేవా చేశారు. అంతేకాకుండా ఉద్యోగులపై ఏసీబీ, విజిలెన్స్ దాడులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆరోపించారు. ఉద్యోగులు ఎన్నో ఆశలతో పదవీ విరమణ పొందుతుండగా, వారికి చెల్లించాల్సి డబ్బులకు బదులు బాండ్లు ఇస్తామని లీకేజీలు ఇస్తుండడం సిగ్గుచేటని నిలదీశారు. అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారం చేపట్టగా, రూ రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగ భృతి, పెన్షన్ పెంపు, రైతుబంధు తదితర అంశాలపై పక్కదారి పట్టిస్తున్నట్లు పేర్కొన్నారు. అబద్ధాలు, మోసంతో గద్దెనెక్కిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాల్సి ఉండగా, పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డికి ఓటు వేసి గెలిపించడం ద్వారా వారికి తగిన శాస్తి జరుగుతుందని ఆన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు సంతోషించగా, కాంగ్రెస్ పార్టీని ఎందుకు గెలిపించామా? అని ప్రజలు ఆందోళనలో ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, వైస్ చైర్మన్ జకియొద్దిన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ , పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత కేసు నమోదు




**ప్రజాపక్షం/రామాయంపేట :** తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల కోసం పంపిణీ చేస్తున్న పీడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో శుక్రవారం రామాయంపేట పోలీసులు మాటు వేసి లారీ పట్టుకున్నారు. ఎస్ఐ రంజిత్ కథనం ప్రకారం రామాయంపేట పట్టణానికి చెందిన మహేందర్ అతని వద్ద పనిచేస్తున్న షేక్ సర్దార్ సహాయంతో చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజల వద్ద తక్కువ ధరకు బియ్యాన్ని సేకరించి పౌల్ట్రీలకు ఎక్కువ ధరకు విక్రయిస్తూ వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. 16 క్వింటాళ్ల బియ్యంను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కేంద్రంలో అధికారంలోకి వచ్చేది బిజెపినే

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** కేంద్రంలో అధికారంలోకి వచ్చేది బిజెపి పార్టీని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. శుక్రవారం పండతపురం గ్రామంలో ఆయా పార్టీలకు సంబంధించిన పలువురు నాయకులను బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జరగనున్న ఎన్నికల్లో బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మీ ఆరూరి రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మోదీ నాయకత్వంలో ప్రజానీకానికి సేవ చేసే అవకాశం కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఈ వర్ధన్నపేట నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ వచ్చే విధంగా ప్రణాళికలు రుపొందించుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.పార్టీలో చేరిన వారిలో నేరెళ్ల కుమార్ గౌడ్, ఉల్లి యాకయ్య, సింగన బోయిన యాకయ్య, బొర్రా లక్ష్మయ్య, గంగాపురం లచ్చమ్మ, నేరెళ్ల సంధ్య, మారుపట్ల వెంకటయ్య,



కలమ్మ, తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, బిజెపి పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కేశవరెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాయపురం కుమారస్వామి, బూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎ కడియం శ్రీహరిని కలిసిన కార్పొరేటర్లు



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యలను వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ అభ్యర్థి కడియం కావ్యలను వర్ధన్నపేట నియోజకవర్గంలోని కార్పొరేటర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవాల రాధికారెడ్డి, సిరంగి సునీల్‌కుమార్, జక్కుల రజిత, వెంకటేశ్వర్లు, జన్ను శిభారాణి, అనిల్, అరుణ, విక్టర్ పాల్గొన్నారు.

# ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రచారానికి వస్తే అడ్డుకుంటాం

* బిఆర్ఎస్‌కు దళితులంటే వివక్ష

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్ మా వార్డుకు ప్రచారానికి వస్తే అడ్డుకుంటామని కాంగ్రెస్ నాయకులు సాకి ఆనంద్ అన్నారు. బిఆర్ఎస్ నాయకులకు దళితులంటే వివక్ష అని.. తనకు న్యాయం జరుగలేదు కాబట్టి పార్టీని వీడినట్లు ఆనంద్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఉండి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ప్రచారం చేసినవారు తనను విమర్శించటమా అని ప్రశ్నించారు. మున్సిపల్ మాజీచైర్మన్ రాజనర్సు, పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ వల్లనే పార్టీకి మెజార్టీ తగ్గిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరితే ఎంఎల్ఎహరీష్‌రావు తనకు ఏమిచేశారో చెప్పాలన్నారు. దళిత వార్డుల్లో దళితబంధు, డబుల్‌బెడ్‌రూం విషయంలో సైతం తనకు అన్యాయం జరిగిందన్నారు. ఎంపి ఎన్నికల్లో తమవార్డులో హరీష్‌రావు,



ఎంపి అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి ఎవరు తిరిగిన అడ్డుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీలో కౌన్సిలర్‌గా గెలిచినప్పుడు అప్పుడు మంత్రి హరీష్‌రావు ఇంటికి కండువా కప్పి అభివృద్ధి కోసం పార్టీలో చేరమన్నారు. తనకు అభివృద్ధి విషయంలో అన్యాయం జరిగింది కాబట్టి తిరిగి సొంత గూటి కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో దళితులకు వంద బెడ్ రూంలు ఇస్తానని చెప్పి తనకు కేవలం 30 మాత్రమే ఇచ్చారన్నారు. వంద శాతం దళితులుండే తమ వార్డులో కేవలం 5గురికి దళిత బందు ఇచ్చారన్నారు. అగ్రవర్ణ కౌన్సిలర్లు ఉండే వార్డులో ఎక్కువ మందికి దళితబంధు ఇచ్చారన్నారు. నెలకు లక్షరూపాయలు తీసుకున్నవారికి దళితబంధు ఇవ్వటం ఎంతవరకు సమంజసమన్నారు. పట్టణ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి అవినీతికి అంతులేదన్నారు. 59 జివో కింద రేగ్యులరైజ్ పేరిట కోట్ల రూపాయలు సంపాదించారన్నారు. సంపత్‌రెడ్డికి డబ్బులు ఇవ్వనిదే ఇంటినెంబర్, విద్యుత్ శాఖ నుండి మీటర్ ఇవ్వకుండ అడ్డుకున్నారన్నారు. పాత కలెక్టరేట్ భవనానికి కోటి రూపాయలు హరీష్‌రావు మంజూరు చేస్తే సంపత్ రెడ్డి, రాజనర్సుల మూలంగా డబ్బులు రాలేదని ఆరోపించారు. ఈవిషయంలో దళితుల మధ్య చిచ్చు పెట్టే యత్నం చేశారని ఆరోపించారు.మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టి నెగ్గుతామని, తన భార్య సాకిబాల్‌లక్ష్మి ని చైర్మన్‌ను చేస్తామని తనకు ఇతర కౌన్సిలర్ల సహకారం ఉందన్నారు. ఈసమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు కొలను నరేశ్, ప్రసాద్, మహేందర్ పాల్గొన్నారు.

## మండలంలో ముమ్మరంగా వాహన తనిఖీలు



**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ముందస్తు ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండలంలో ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పస్రా ఎస్ఐ అన్నారు. తన సిబ్బందితో కలిసి శుక్రవారం గోవిందరావుపేట, పస్రా జాతీయ రహదారిపై ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనంను ఆపి క్షుణ్ణంగా సోదాలు నిర్వహిస్తూ వాహనదారుల యొక్క వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం సరఫరాను అడ్డుకోవడానికి పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామని ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు, అశోక్, పోలీస్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## తుక్కుగూడ సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** ఈ నెల 6వ తేదీన తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ జనజాతర సభకు 10లక్షల మంది హాజరవుతున్నారని, ఆ సభను విజయవంతం చేయాలని ములుగు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పైడాకుల అశోక్ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 6న తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జన జాతర సభకు ములుగు జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి జన జాతర సభ విజయవంతం చేయాలని ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, బిసి సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్, మండలాధ్యక్ష/డు ఎండి చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కుమార్‌గౌడ్, జిల్లా కార్యదర్శి అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

## గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను తరలిస్తే చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను తరలిస్తే చర్యలు తీసుకోక తప్పదని వెంకటాపూర్ ఎస్ఐ చల్లా రాజు వాహనదారులను హెచ్చరించారు. శుక్రవారం ఆయన వెంకటాపూర్ పాలంపేట గ్రామాల మధ్య వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చల్ల రాజు ఆధ్వర్యంలో పోలీసులు రహదారి వెంట వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు వాహనదారుల వాహన పత్రాలను సైతం పరిశీలించి వదిలేశారు. ఈ క్రమంలో రహదారి వెంట కూలీలతో వస్తున్న గూడ్స్ వాహనాన్ని ఎస్ఐ ఆపారు. గూడ్స్ వాహనంలో వివిధ పనులు నిమిత్తం కూలికి వెళ్ళి వస్తున్న వారు పరిమితికి మించి ఉండడంతో సదరు గూడ్స్ డ్రైవర్‌కు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రయివేట్ వాహనాల్లో పరిమితి మించి కూలీలను తీసుకెళ్లడం వంటి చర్యలకు పాల్పడితే ఖచ్చితంగా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వాహనదారులు తమ తమ విధి విధానాలను అనుసరించి నడుచుకోవాలని సూచించారు. పరిమితికి మించి కూలీలను తీసుకెళ్లడం మూలంగా ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రయివేట్ వాహనదారులు ఖచ్చితంగా భద్రతా నియమాలను పాటించాలని సూచించారు.

## ఆదర్శప్రాయుడు జగ్జీవన్ రామ్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం పురపాలక సంఘం, భూపాలపల్లి కార్యాలయం లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి.స్వామి పాల్గొన్నారు.

## ఎండిన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలి

**ప్రజాపక్షం/నల్లబెల్లి :** సాగు నీరందక ఎండి పోయిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టా పరిహారం అందించాలని వరంగల్ జిల్లా నల్లబెల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి డిమాండ్ చేశారు . శుక్రవారం మండలంలోని మేడేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు . ఈసందర్బంగా మండల పార్టీ అధ్యక్షుడు సారంగపాణి మాట్లాడుతు శనివారం నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు నిరసన ధీక్షను బిఆర్ఎస్ కార్యకర్తలు విజయవంతం చేయ్యాలని కోరారు . కాంగ్రేస్ ప్రభుత్వం రైతులకు నేటికి రైతు బంధు వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందని ,కాంగ్రేస్ పార్టీ రైతులకు న్యాయం



చేస్తామని నమ్మించి మోసం చేసిందన్నారు . రైతు పండించిన పంటకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి ఎక్కడ పంటలు పండుతాయో బోనస్ ఇవ్వవలసి వస్తుందని సాగు నీరవ్వక జాప్యం చేసి పంటలు ఎండి పోయో విధంగా చేసిందన్నారు . ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ ,వైస్ చైర్మన్ తక్కళ్ళపల్లి మోహన్‌రావు ,బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్ ,ఇంగ్లీ శివాజీ ,గందె శ్రీనివాస్‌గుప్త ,ఊడుగుల ప్రవీణ్‌గౌడ్ ,మామిండ్ల మోహన్‌రెడ్డి ,తదితరులు పాల్గోన్నారు .


## డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు



**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గొత్తికోయ గూడాలలో సికిల్ సెల్ థిస్ ఇస్ స్క్రీనింగ్‌తో పాటు జనరల్ మెడికల్ క్యాంప్‌ను డాక్టర్ అనూష ఆధ్వర్యంలో కన్నాయిగూడెం గుత్తికోయగూడెంలో నిర్వహించారు. ఈ క్యాంపుకు ముఖ్య అతిథిగా జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య విచ్చేసి మూడు నుండి నాలుగు కిలోమీటర్ల మేర ప్రయాణించి క్యాంపు గ్రామాలను సందర్శించి గుత్తికోయ గూడెం ప్రజలను వారి ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. కన్నాయిగూడెం మామిడితోట గుత్తికోయగూడెంలో 14 ఇండ్లు, 69 మంది ప్రజలు అందునా జీరో నుండి 12 సంవత్సరాల లోపు పిల్లలు 25 జనాభా ఉండి వీరు ఒడిశా ప్రాంతానికి చెందిన వారుగా వారి మాటల ద్వారా తెలుసుకున్నారు. సమాచారం మేరకు ములుగు జిల్లాలో దాదాపు 60 గుత్తికోయ గుడాలు ఉన్నాయని, వీరందరూ కూడా ఛత్తీస్‌గఢ్ నుండి వలస వచ్చి ములుగు అటవీ ప్రాంతంలో నివాసం ఏర్పరచుకొని జీవనం కొనసాగిస్తున్నారు. కానీ జారుడుబండ, కన్నాయిగూడెం మామిడి తోట ఈ రెండు ప్రాంతాల్లో గల జనాభా ఒడిశా రాష్ట్రం నుండి తెలంగాణలోని ములుగు జిల్లాకు వలస రావడం జరిగిందని వారి ద్వారా తెలుసుకున్నారు. వారికి అవసరమ్యే మందుల మెడికల్ ఆఫీసర్‌కు సూచించారు. వడదెబ్బకు సంబంధించి వివరాలు సేకరించి ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేదని వివరాలు సేకరించి ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేదని జంపయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, హెల్త్ అసిస్టెంట్ జంపయ్య, ఆశా వర్కర్ సమత, కన్నాయిగూడెం మామిడితోట ప్రజలు పాల్గొన్నారు.

## తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకూడదు

**ప్రజాపక్షం/కొండపాక :** కుక్కునూర్‌పల్లి మండలంలోని మంగోల్ వాటర్ ట్రిట్మెంట్ ప్లాంట్లో ఫిల్టర్ హౌస్, ల్యాబ్, 75 మిలియన్ లీటర్స్ క్లియర్ వాటర్ రిజర్వాయర్‌ను జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరితో కలిసి రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్, ఆర్డబ్ల్యూఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా పరిశీలించారు.ఈ సందర్భంగా సందీప్ సుల్తానియా మాట్లాడుతూ సమ్మర్ సీజన్లో త్రాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకూడదని ప్రభుత్వం గ్రామాలు, పట్టణాలలో త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఇంటెక్ పంపింగ్, వాటర్ గ్రిడ్ ప్లాను అన్ని ఉన్నాయని, ఇంట్రావిల్లెజ్ స్కీమ్ ద్వారా ఏర్పాటు చేసిన వాటర్ పైప్ లైన్‌లను ఒక నెల ముందు నుండే ప్రత్యేక డ్రైవ్ ద్వారా పరిశీలించి అవసరమైన మారమ్మ




త్తులను చేసామన్నారు. ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ ద్వారా బోర్లను, చేతిపంపులను రిపేర్ చేయించామని అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు కలెక్టర్‌లను ఆదేశించామన్నారు. నాగార్జునసాగర్ నుండి 2 టిఎంసీ నీటిని పాలేరు తరలించామని, ఉదయ సముద్రంకు కూడా 2 టిఎంసి నీటిని తీసుకెళ్తున్నామన్నారు. మెదక్‌లో లాగా ఇంట్రవిలేజ్ పైప్‌లైన్‌కు సమస్య వచ్చిన తట్టుకునేలా అన్ని అల్టనేటివ్స్, బోర్ వెల్, హ్యాండ్ పంప్ వర్కింగ్ కండిషన్‌లో ఉంచేలా సంభంధిత అధికారులను ఆదేశించామన్నారు.

## తుక్కుగూడ బహిరంగసభకు కాంగ్రెస్ శ్రేణులు తరలాలి

**ప్రజాపక్షం/నెక్కొండ :** హైదరాబాద్ తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగసభకు వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నుండి వందలాది మంది తరలి వెళ్ళాలని టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంతి మందిని తరలించాలి, ఎలా వెళ్ళాలి అని సమాలోచన చేశారు. గ్రామాల్లోని ముఖ్యులకు కార్యకర్తలకు తరలించే బాధ్యత అప్పగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శికుమార్, ఓబిసి జిల్లా నాయకులు రఘు, చల్ల శ్రీపాల్‌రెడ్డి, రామాలయం చైర్మన్ సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడి పాల్గొన్నారు.

## పరిమితికి మించి ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు) :** పరిమితికి మించి లారీల్లో ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని వెంకటాపురం సిఐ బండారి కుమార్ అన్నారు. శుక్రవారం సిఆర్‌పిఎఫ్, పోలీస్ సిబ్బందితో కలిసి వెంకటాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మొర్రవానిగూడెం గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ఇసుక లారీలను అదుపులోకి తీసుకొని డ్రైవర్‌లు కేతావత్ రెడ్యా, ఫరూక్‌నగర్ తండా, తల్లాపల్లిగూడెంకు చెందిన ఓరుగంటి రాజేందర్, వెంబాయి గ్రామానికి చెందిన నక్క రాజులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

